


# రాజధాని వార్తలు
## RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు
- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol): 5 సంచిక (Issue): 211, పేజీలు (Pages): 4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 సోమవారం, 15-01-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# రైతుల పండుగ సంక్రాంతి

**రాజధాని వార్తలు, అమరావతి:** భూమిపై సమస్త జీవరాశులు సూర్యుని ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నాయి. సూర్య గమనాన్ని అనుసరించే ప్రకృతి మనకు ఆహారాన్ని.. ఫలాలను అందిస్తోంది. వ్యవసాయం కూడా ప్రకృతిలో భాగమే.. సమయానుకూలంగా వ్యవసాయ పనులు ప్రారంభించి.. మనందరికి భోజనం పెట్టే రైతు ఇంటికి ధాన్యం సమకూరే మంటల్లో పొలం నుంచి వచ్చిన కొత్త బియ్యం.. బెల్లం.. పాలతో పాయసం చేస్తారు. అదే భోగి స్పెషల్ ... ఆరోజు అత్తెసరు అన్నాన్ని పచ్చిపులుసుతో తింటారు. ఎందుకంటే చలిలో తిరగడం వల్ల కలిగే కఫాన్ని పచ్చిమిర్చితో చేసిన పచ్చిపులుసు నివారిస్తుంది. తిరుగుతారు. హరిదాసులు రాగి లేదా ఇత్తడి పాత్రను గుమ్మడికాయలాగా తీర్చిద్దిన దానిని తలపై ఉంచుకుంటారు. ఒక చేతిలో చిడతలు, మరో చేతిలో తంబురా, కాళ్లకు గజ్జెలు కట్టుకుంటారు. నుదుటన మూడు నామాలు, పంచె, పైనా శాలువా కప్పుకుని కనిపిస్తారు.





సమయం కాబట్టి ఇది రైతుల పండుగ. వ్యవసాయంలో రైతుకు తోడుండే పశువుల పండుగ కూడ..

వీధుల్లో తిరుగుతూ విష్ణు కీర్తనలు ఆలపిస్తుంటారు. చిడతలు, తంబురా, గజ్జెలను లయబద్ధంగా కదిలిస్తుంటారు. ఇంటి ఇల్లాలు లేదా.. పిల్లలు ఫల పుష్పాదులతో బియ్యాన్ని వేస్తారు. హరిదాసు వినంమ్రతో మోకాటి మీద కూర్చుని అక్షయ పాత్రలో వేహించు కుంటూ వారిని పుత్ర పౌత్రాభి వృద్ధిగా దీవించి మరో ఇంటికి సాగి పోతాడు.సంక్రాంతి పర్వ దినాలలో హరిదాసులతో పాటు, గంగి రెద్దుల వారు, బుడబుక్కలవారు, పగటి వేషధారులు, గారడీ వాళ్ళు, ఎందరెందరో జానపద కళాకారులతో, కన్నుల పండువుగా జరిగే పండుగ సంక్రాంతి.

### సూర్య పరిభ్రమణమే సంక్రాంతి

వాస్తవానికి సూర్యుడు ప్రతి నెలా రాశులు మారుతుండాడు. రాశి మారిన ప్రతి సారి సంక్రమణం అనే అంటారు. కాని ధనుస్సురాశి నుంచి మకర రాశికి సూర్యుడు మారినప్పుడు మాత్రం సంక్రాంతిని జరుపుకుంటాం. దక్షిణదిక్కుగా ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకుని పుష్యమాసంలో ఉత్తరదిక్కుగా సంచరిస్తాడు. అందుకే దీన్ని ఉత్తరాయణ పుణ్యకాలం అని పిలుస్తారు. సూర్యుడి గమనం మారడం వల్ల అప్పటి వరకూ ఉన్న వాతావరణంలో పూర్తిగా మార్పులు చోటుచేసుకుంటాయి. సంక్రాంతిని సౌరమానం ప్రకారం చేసుకుంటాం కాబట్టి పండుగ రోజుల్లో మార్పులుండవు.

### రంగవల్లుల హరివిల్లు

సంక్రాంతి అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది పెద్దపెద్ద ముగ్గులు .. ధనుర్మాసంలో చలి ఎక్కువగా ఉన్నప్పటికీ తెల్లవారు జామునే యువతులంతా పేడతో కళ్లాపి చల్లి 30 రోజులపాటు రంగులతో ముగ్గులను తీర్చి దిద్దుతారు. వాటిలో గోమయంతో చేసిన గొబ్బెమ్మలు పెట్టి వాటిలో గుమ్మడి, లేదా బంతి, ఉమ్మెత్త పూలను గుచ్చుతారు. తర్వాతి రోజు వాటిని పిడకలు గా చేస్తారు. భోగి రోజు విరిగిన చెక్క సామానులతోపాటు ఈ పిడకలను కూడా వేసి భోగి మంటలు వేస్తారు. ఆ

దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేసి, తలస్నానాలు చేసి కొత్తబట్టలు ధరిస్తారు. తర్వాతి రోజు అసలు పండుగ రోజు ఆరోజున కలగూర వంట చేస్తారు. అంటే మిక్సిడ్ వెజిటబుల్ కర్రీ అన్నమాట... దీనిలో గుమ్మడి ముక్క తప్పనిసరి...

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో సంక్రాంతిని జరుపుకుంటారు. ఉత్తర భారతంలో నివసించే హిందువులు, సిక్కులు సంక్రాంతి పండగను మాఘీ అని పిలుస్తారు. గోవా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మకరసంక్రాంతిగా పిలుస్తారు. మధ్యభారత దేశంలో సుకరాత్ అని అస్సాంలో మఘ్ బిహు అని తమిళనాడులో పొంగల్ అని పిలుస్తారు. విదేశాల్లోని భారతీయులు కూడా ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.

### కనుమ రోజు మటన్ చికెన్ పులావ్

ఘుమఘుమలు ఇల్లంతా సందడి చేస్తాయి. సంవత్సర కాలంలో ఎప్పుడూ కనిపించని హరి దాసులు ఈ ధనుర్మాసం లోనే కనిపిస్తారు. తెల్లవారు జాము నుంచి వారు ఇంటింటికి

### ఆంధ్రస్పెషల్స్

ఆంధ్రప్రదేశ్ లో ఈ పండగ స్పెషల్ ఏమంటే అరిసెలు... ఈ పండుగకు అరిసెలు వండని ఇల్లుండదు. దీనితోపాటు జంతికలు, కజ్జికాయలు, కొబ్బరి బూరెలు, సున్నుండలు... ఇలా చాలానే ఉంటాయి.
బంధుమిత్రులకు ఆహ్వానం ..మరీ ముఖ్యంగా కొత్త అల్లుళ్లను సాదరంగా ఆహ్వానించి మర్యాదలు చేసి కొత్తబట్టలు, పిండివంటలతో వేడుక నిర్వహిస్తారు.

### తెలంగాణ స్పెషల్స్

సకినాలు, అప్పాలు , మురుకులు, చేగోడీలు,సర్వపిండి, బిల్ల మురుకులు ఫేమస్ పిండి వంటలు..

### పెద్దల పండుగ

హిందువుల నమ్మకం ప్రకారం మకర సంక్రాంతి రోజున ఎవరైనా మరణిస్తే వారికి పునర్జన్మ ఉండదని నేరుగా స్వర్గానికి వెళతారని చెబుతారు. భీష్ముడు అంపశయ్య అంటే బాణాలపై పడుకొని ఇదేరోజున ప్రాణం వదిలాడని మహాభారతం చెబుతోంది. 12 ఏళ్లకు ఓసారి మకర సంక్రాంతి రోజున కుంభమేళా కూడా జరుగుతుంది.

సంక్రాంతి రోజు పెద్దలకు తర్పణం విడవటం తరతరాలుగా ఆచారంగా వస్తోంది. మోక్షాన్ని ప్రసాదించే ఉత్తరాయణ పుణ్యకాలంలో పెద్దలకు సద్గతులు కలగాలని కోరుకుంటూ తర్పణాలను విడుస్తారు. అందుకే సంక్రాంతి పెద్ద పండుగగా మాత్రమే కాదు పెద్దల పండుగ కూడా చెబుతారు – విశ్రీ

# మద్యం...బంద్

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉత్తర్ ప్రదేశ్ లోని యోగి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠ రోజున రాష్ట్రంలో మద్యం షాపులు మూసేయాలని ఆదేశాలు జారీ చేసింది. మాంసాన్ని కూడా అమ్మరాదని స్పష్టం చేసింది. అదే విధంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించింది. కాగా అయోధ్యలో ఆరంచెల భద్రత వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 600 సీసీ కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తోంది.

BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS
9440662699

# సీఎం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




నృత్యాలతో వైభవంగా వేడుకలు

ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

హాజరైన డిప్యూటీ సీఎంలు కొట్టు





**రాజధాని వార్తలు, అమరావతి:** అందరికీ మంచి జరగాలంటూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న సీఎం శ్రీ వైఎస్ జగన్

తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయం గోశాల వద్ద వైభవంగా జరిగిన సంబరాలు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు, పూర్తిగా పల్లె వాతావరణం, అభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు

వందేళ్ళ క్రితం తిరుమల ఏ విధంగా ఉండేదో అదే తరహాలో ప్రత్యేకంగా సెట్టింగ్

సీఎం దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, గంగిరెద్దులకు సారెను సమర్పించడం, భోగిమంటలు, గోశాలలోని గోవులకు ప్రత్యేక పూజలు, హరిదాసుల కీర్తనలు, పిండివంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల సంక్రాంతి

సత్యనారాయణ, నారాయణ స్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ.సుబ్బారెడ్డి, ఎంపీ నందిగం సురేష్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.

rajadhanivartalu.com

# జగనన్న పాలనలో.. పరిశ్రమలు, ఉపాధి కల్పనలో క్రాంతి..

- **రాష్ట్రానికి సంక్రాంతి..**
- **భారీ, మెగా పరిశ్రమలు**
- **గడచిన 55 నెలల్లో 311కి పైగా భారీ పరిశ్రమలు.. ఇప్పటికే 1.30 లక్షల మందికి ఉపాధి.. జీఐఎస్ సదస్సులో రూ.13.11 లక్షల కోట్ల విలువైన 386 ఒప్పందాలు.. దీంతో మరో 6.07 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..**

### ఎంఎస్ఎంఈలు

రాష్ట్రంలో 3.94 లక్షల ఎంఎస్ ఎంఈ యూనిట్ల ఏర్పాటు, రూ.30,000 కోట్ల పెట్టుబడులు.. 26.29 లక్షల మందికి ఉపాధి..! ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం రాష్ట్రంలో 54 క్లస్టర్ల ఏర్పాటు.. రీస్టార్ట్ ప్యాకేజీ ద్వారా ఎంఎస్ఎంఈలకు దాదాపు రూ. 2,087 కోట్ల ప్రోత్సాహకాలు ఇప్పటికే ఇవ్వడం జరిగింది..

### పోర్టుల నిర్మాణం

పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ఇప్పటికే ఉన్న 6 పోర్టుకు అదనంగా 4 క్రొత్త పోర్టుల నిర్మాణం.. సుమారు రూ. 16,000 కోట్ల వ్యయంతో శరవేగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టుల నిర్మాణం.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా అదనంగా 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 75,000 మందికి ఉపాధి..

### ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

మత్స్యకారుల ఉపాధికి ఊతమిస్తూ రూ. 4,000 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,00,000 మందికి ఉపాధి.. తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ లేక ఒక ఫిషింగ్ హార్బర్..

### ఎయిర్ పోర్టులు

రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ల రూ.3,200 కోట్లతో శరవేగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు.. ప్రత్యక్షంగా 5,000, పరోక్షంగా 80 వేల మందికి ఉపాధి.. గన్నవరం, కాకినాడ, వైజాగ్, రాజమహేంద్రవరం, తిరుపతి, కర్నూలు, కడప ఎయిర్ పోర్టుల విస్తరణ, అభివృద్ధి..

### పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల వెల్లువ..

JSW స్టీల్, రాంకో సిమెంట్, సెంచరీ ఫ్యానల్స్, ATC టైర్స్, ఆదిత్య బిర్లా గార్మెంట్స్, డిక్సన్ టెక్నాలజీస్, గ్రీన్ లామ్ సౌత్, లారస్ ల్యాబ్స్, ఇన్ఫోసిస్ డెవలప్మెంట్ సెంటర్ వంటి భారీ, మెగా పరిశ్రమలు మరియు MSME ల ద్వారా రూ. 14.19 లక్షల కోట్ల పెట్టుబడులు... తద్వారా 33.63 లక్షల మందికి ఉపాధి అవకాశాలు..

దేశంలో అత్యధిక GSDP వృద్ధిరేటు కలిగిన రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వరుసగా 3 ఏళ్లు దేశంలోనే నెంబర్ 1 ర్యాంక్ సాధించడంతో పాటు మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు..

# మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత అయూబ్‌ఖాన్ పేరు పరిశీలన...

రాజధాని వార్తలు, పెడన: మచిలీపట్నం పార్లమెంట్ లోక్ సభ స్థానానికి స్థానిక వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత అయూబ్‌ఖాన్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయూబ్‌ఖాన్ వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిన తొలినాళ్ల నుంచి తన సేవలందించారు. దివంగత సీఎం వైఎస్ఆర్ అంటే అభిమానం. గతంలో 1982–1985 వరకు యూన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ గా , తరువాత యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా , పై సి సి మెంబెర్ గా తన సేవలందించారు. వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావానికి ముందు రాష్ట్ర కోఆర్డినేటర్గా వైస్ జగన్ తో ఉన్నారు. వైస్సార్సీపీ మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ గా పార్టీ కార్య క్రమాలను , సంక్షేమ , అభివృద్ధి పథకాలను ముఖ్యంగా మైనారిటీ , యస్ సి , యస్ టి, బి సి ప్రజల కు చేర్చటంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

వైస్సార్సీపీ పార్టీ పెట్టినప్పటినుండి వైఎస్ జగన్‌తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. వైస్సార్సీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు స్థానిక ప్రజలకు చేర్చటంలో ఆయూఖాన్ చేసిన కృషి తో ఆయనకు మంచి పేరు సంపాదించి పెట్టింది. దీంతో మచిలీపట్నం ప్రాంతంలో ఆయనకు ఎక్కువ జన ప్రాబల్యం ఉండటం ఆయనకు కలిసి వచ్చే మరో అంశం. మచిలీపట్నం చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఆయన ఒక నిరంతర శ్రామికుడు.

చాలా మంది వైఎస్సార్‌సీపీ నేతలకు



File pic of Ayub khan with YS Jagan

సుపరిచితమైన వ్యక్తి. సమాజంలోని ప్రతి వర్గంతో సమస్యలను చర్చించి, పరిష్కార దిశగా అడుగులేస్తున్న వైస్సార్సీపీ విధేయ కార్యకర్తగా ఉన్నారు. తన చరిష్మాతో చాలా మంది ముస్లింలు ఇంకా ముస్లిమేతరులు అతనికి సపోర్ట్ గ ఉండటం ఆయనకు కలిసి వచ్చే అంశంగా స్థానికులు తెలుపుతున్నారు. మచిలీపట్టణం పార్లమెంట్ లోక్ సభ నియోజకవర పరిధిలో దాదాపు 4 లక్షలకు పైగా ముస్లిం ఓటర్లు ఉండటం అయూబ్ ఖాన్ కు కలిసి వచ్చే మరో అంశం గా ఉంది.

మచిలీపట్టణం వైస్సార్సీపీ నుండి ముస్లిం అభ్యర్థి గా మచిలీపట్టణం పార్లమెంట్ లోక్ సభ నియోజకవర్గం స్థానం అయూబ్ ఖాన్ కు ఇస్తే ఆయనే తోలి ముస్లిం పార్లమెంట్ లోక్ సభ అబ్యర్థి గా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

# వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా - కొమ్మినేని

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** సి .ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ పదవికి వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా ఇవ్వనున్నట్లు కొమ్మినేని శ్రీనివాస రావుప్రకటించారు. ఈ నెల 16 వరకు ప్రభుత్వ సెలవులు వున్న దృష్ట్యా 17 వ తేదీనుంచి తమ రాజీనామా అమలులోకి వస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి తమపై నమ్మకంతో కేబినెట్ మంత్రి హోదా తో మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించి పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన ను శనివారం ఆయన మీడియా కు విడుదల చేశారు. 2022 నవంబర్ 10వతేది న తాము చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టి 13 నెలల 15 రోజులు కాలంలో పూర్తి గ తమ సామర్థ్యాన్ని వినియోగించి వర్కింగ్ జర్నలిస్టుల కోసం పలుకార్యక్రమాలు చేయగలగడం తమకు సంతృప్తినిచ్చిందని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

గ్రామీణ, పట్టణ జర్నలిస్టులు, జర్నలిజం పై అభిరుచి కలిగిన వ్యక్తుల కోసం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో "జర్నలిజం లో డిప్లమో" కోర్సును నాగార్జున యూనివర్సిటీ సహకారంతో పూర్తి చేయడం తమకు అత్యంత సంతృప్తినిచ్చిన విషయంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, డిప్లమో కోర్సు తో పాటుగా, ప్రతి శనివారం వర్కింగ్ జర్నలిస్టులకోసం సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాల పై ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు పత్రికా ముఖంగా ప్రజలకు వివరించగలిగామని ఆయన పేర్కొన్నారు. అనంతపురం నుంచి ఉద్దానం (శ్రీకాకుళం జిల్లా) వరకు జరిపిన పర్యటనల్లో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల అభివృద్ధిని, ఉద్దానం కిడ్నీ వ్యాధుల పరిశోధనా కేంద్రం వంటి అభివృద్ధిని స్వయంగా పరిశీలించి ప్రజలకు మీడియా ద్వారా వివరించగలిగామని ఆయన తెలిపారు. ప్రింట్,ఎలెక్ట్రానిక్ మీడియా తో పాటు సోషల్ మీడియాను కూడా సమాచార చేరవేతలో భాగస్వామిని చేయగలిగామన్నారు.

తమ పదవీ కాలంలో సహకరించిన మీడియా మిత్రులందరికీ, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆ ప్రకటనలో కొమ్మినేని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

# చెన్నై ప్రెస్ క్లబ్ సభ్యులకు పొంగల్ ప్యాకేజీ






**● ఇటీవల శుక్రవారం (12.01.2024) ఉదయం సుమారు 11 గంటలకు చెన్నైలోని నందనంలోని ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఈ కార్యక్రమం జరిగింది.**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్,** చెన్నై: చెన్నై ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్. విమలేశ్వరన్ స్వాగత ప్రసంగంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఇ. గోపాల్, ది హిందూ వార్తాపత్రిక యొక్క సీనియర్ , ప్రముఖ పాత్రికేయుడు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

చెన్నై, ఇంకా తమిళనాడులోని అనేక జిల్లాల నుండి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతి, కోయంబత్తూరు, తిరుపూర్, తిరుచ్చి.. నుండి ఈ కార్యక్రమానికి హాజరైన ప్రెస్‌క్లబ్ సభ్యులకు, సహచర పత్రికా సంస్థల అధినేతలందరికీ పొంగల్ ప్రత్యేక సేకరణను అందించి సత్కరించారు. తన అంగీకార ప్రసంగంలో చెన్నై ప్రెస్‌క్లబ్ అనుసరిస్తున్న బాటలు, భవిష్యత్‌లో జర్నలిస్టులందరూ అనుసరించాల్సిన నీతి గురించి తన గత అనుభవాలను ప్రస్తుత పాత్రికేయులతో ఇ. గోపాల్ పంచుకున్నారు.

కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జర్నలిస్టులు, జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి, సీనియర్ కెమెరామెన్ పి.వజ్జిరావేల్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టులతో సామరస్యంగా పని చేస్తున్న చెన్నై ప్రెస్‌క్లబ్ కార్యవర్గ నిర్వాహకులందరినీ అభినందించారు. యువ జర్నలిస్టులు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులందరి ఆలోచనలకు, గత సంవత్సరాల్లో చెన్నై ప్రెస్‌క్లబ్ కార్యకలాపాలు అత్యద్భుతంగా ఉన్నాయని, ఈ సందర్భంగా చెన్నై ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారు, సీనియర్ జర్నలిస్టు బుఖారీ సెరీబ్ తెలిపారు. ఇంకా అంతరాయం లేకుండా తమ పనిని కొనసాగించేందుకు నిర్వాహకులందరూ నిర్వర్తించాల్సిన విధులను అయన తెలిపారు. .

చెన్నై ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ , సీనియర్ జర్నలిస్ట్ ఎ. సెల్వరాజ్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.సెల్వరాజ్ ముఖ్య ఉపన్యాసం చేయగా, ఉపాధ్యక్షుడు రాజన్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం ముగింపులో, 2024 సంవత్సరానికి మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది, దీనిలో చెన్నై ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి , కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

# కానీ ఈరోజు నోరు విప్పగలుగుతున్నాను...

**◆ ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మాజీ కార్యదర్శి, రిటైర్డు ఐఏఎస్ అధికారి శ్రీ వాడ్రేవు చిన వీరభద్రుడు ఫేస్ బుక్ లో రాసిన వ్యాఖ్య:**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**

No one will remember you for your silence అని అన్నాడు ఒక సమకాలిక యుక్రేనియన్ కవి. చాలాసార్లు మనం మాట్లాడుతున్న మాటలు పువ్వులు పూసినట్లుగా పక్షులు కూజితాలు వినిపించినట్టుగా, నదులు ప్రవహించినట్టుగా ఉండడం ఎంత అవసరమో, అట్లానే, భయంకరమైన నిశ్శబ్దాన్ని ఛేదించేవిగా ఉండడం కూడా అంతే అవసరం. ఆ నిశ్శబ్దం నీది కావచ్చు, నాది కావచ్చు, ఒక తరానిది కావచ్చు, ఒక యుగానిది కావచ్చు.

ఒక స్త్రీని ఆమె మరొక మతానికి చెందిందన్న కారణం మీద నడిరోడ్డు మీద పదిమంది గ్యాంగ్ రేప్ చేసినప్పుడు మనం మాట్లాడలేదు. ఆమె మూడేళ్ల కన్నబిడ్డని ఆమె కట్టెదుట బండకేసి బాది చంపేసినప్పుడు కూడా మనం మాట్లాడలేదు. ఆమె న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసినప్పుడు కూడా మనం మాట్లాడలేదు. చివరికి ఆ నేరం చేసిన దోషుల్ని క్షమాభిక్ష పేరు మీద విడుదల చేసినప్పుడు కూడా మనం మాట్లాడలేదు. ఆ దుర్మార్గులు జైలునుంచి బయటికి రాగానే వారికి తిలకం దిద్ది, హారతి ఇచ్చి, పూలమాలలు వేసినప్పుడు కూడా మనం మాట్లాడలేదు.

మనం అంటే, బహుశా, నేను మాట్లాడలేదు. నేను మాట్లాడలేదు కాబట్టి నేను మౌనం వహించానని అనుకోకండి. నాకు మాటలు రాలేదు కాబట్టి మాట్లాడలేపోయాను. గొంతు పెగల్లేదు కాబట్టి మాట్లాడలేకపోయాను. నెత్తురు ఉడికిపోయింది కాబట్టి మాట్లాడలేకపోయాను. ఒళ్లంతా చచ్చిపోయింది కాబట్టి మాట్లాడలేకపోయాను. వాళ్లకి సన్మానం చేసిన వాళ్లదీ, నాదీ కూడా ఒక దేశమే, ఒక మతమే అనే దారుణమైన వాస్తవం వల్ల నేను కూడా ఆ నేరంలో భాగస్తుణ్ణేనేమో అనే వణుకుతో, భయంతో, అపరాధ భావంతో, సిగ్గుతో మాట్లాడలేకపోయాను.

కానీ ఈరోజు నోరు విప్పగలుగుతున్నాను. అత్యంత హీనాతిహీనమైన, అమానుషమైన నేరం చేసిన ఆ దుర్మార్గుల్ని ప్రభుత్వాలు మొత్తం పైనుంచి కింద దాకా వెనకేసుకు వచ్చాయని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిన తర్వాతనైనా నేను మాట్లాడకపోతే నా అస్తిత్వానికి అర్థం లేదు.

తక్కిన సంస్థలు, పత్రికలు, మేధావులు అందరూ నిశ్శబ్దంగా ఉన్నప్పుడు అన్యాయాన్ని సరిదిద్దవలసిన బాధ్యత ఎవరో ఒకరిద్దరు న్యాయమూర్తులది మాత్రమే అని ప్రతి ఒక్కరూ భావిస్తున్నప్పుడు, ధైర్యంగా నిర్భయంగా ఆ బాధ్యత నెరవేర్చిన ఆ న్యాయమూర్తులను అభినందించే వాళ్ళలో, వారికి మద్దతుగా నిలబడే వాళ్ళలో నేను కూడా ఉన్నాను అని చెప్పకపోతే నేను చదువుకున్న చదువుకి, నేను నమ్మిన విలువలకి, నా మానవత్వానికి అన్యాయం చేసుకున్న వాణ్ణవుతాను.

జర్మనీలో ఒకప్పుడు యూదుల్ని, సజీవంగా, తగలబెట్టినప్పుడు ఆ నేరం హిట్లర్ ఒకడిదే కాదు. తమ పొరుగు వాళ్ళు యూదులని ప్రభుత్వానికి నివేదికలు అందించిన వాళ్లు, రహస్యజాబితాలు తయారు చేసిన వాళ్లు, వాళ్ళ చిరునామాలు సేకరించిన వాళ్ళు, వాళ్ళని రాత్రికి రాత్రి ఇళ్లలోంచి బయటకు లాగి ట్రక్కుల్లోకెక్కించిన వాళ్ళు, ఆష్విజ్ లో ఫర్నేసులు ఆపరేట్ చేసినవాళ్లు, వాళ్లని తగలబెట్టిన వాళ్లు, మొత్తమంతా, ప్రతి ఒక్కరూ కూడా ఆ హత్యాకాండలో భాగం పంచుకున్నవాళ్లేనని గుర్తుపట్టడం కష్టం కాదు.

నా దేశంలో ఒక స్త్రీని, ఆమె అల్ప సంఖ్యాక వర్గానికి చెందిందన్న కారణం వల్ల, గ్యాంగ్ రేప్ చేసిన వాళ్లవెనక, ఒక రాష్ట్ర ప్రభుత్వం మొత్తం, తనకు లేని అధికారాన్ని వాడుకుని మరీ, మద్దతుగా నిలబడి ఉండవచ్చునేమో గాని ఒక హిందువుగా, ఒక భారతీయుడిగా, నేను వారి పక్కన నిలబడి లేదని చెప్పనివ్వండి. నా సమకాలిక భారతదేశంలో నరరూప రాక్షసుల జాబితా తయారు చేస్తున్నప్పుడు అందులో నా పేరు పొరపాటున కూడా చేరకూడదని కనీసం ఇప్పుడైనా నన్ను ఎలుగెత్తి చెప్పనివ్వండి. అటువంటి వాళ్ళని ఎంతలా ద్వేషించాలో అంతలా ద్వేషిస్తే తప్ప, భగత్ సింగ్ చెప్పినట్లుగా, మనం ఎవరిని ఎంతలా ప్రేమించాలో వారిని అంతగా ప్రేమించలేమని నోరారా చెప్పనివ్వండి.

జార్ చక్రవర్తి నిరంకుశత్వాన్ని ఎండగడుతూ ఒకప్పుడు టాల్ స్టాయి తన గళం విప్పి I can't be silent అన్నాడు. ఆయన దారిలో నేనిప్పుడు I can't any longer be silent అంటున్నాను."

### జిల్లా కోర్ట్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు

గుంటూరు: మార్చ్ 9 2024 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ రాజీపడగ్గ క్రిమినల్ కేసులకు, భాగ పంపిణి కేసులను రాజీ చేసుకొనటానికి కక్షిదారులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కలిగించిన గొప్ప అవకాశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ వై.వి .యస్.బి.జి. పార్థసారథి తెలియ చేసారు. గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాలమేరకు క్యాలెండరు యక్టివిటీస్ లో భాగంగా ఈ రోజు ఉదయం జిల్లా కోర్ట్ ఆవరణ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ వై.వి .యస్.బి.జి. పార్థసారథి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వై.వి .యస్.బి.జి. పార్థసారథి మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులు ప్రజల వద్దకు న్యాయమని అన్నారు అలాగే రాజీపడగ్గ క్రిమినల్ కేసులకు, భాగ పంపిణి కేసులను జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకొనటానికి కక్షిదారులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కలిగించిన గొప్ప అవకాశమని అన్నారు. ఇరుపక్షాలు రాజీపడే దిశగా మాట్లాడుకొనటానికి లోక్ అదాలత్ చక్కని వేదిక అని, సంవత్సరం లో 4 జాతీయ లోక్ అదాలత్ లు ఏర్పాటు చేయటం ద్వారా కక్షిదారులకు కేసులు రాజీ చేసుకోవటానికి ధనము కాలము ఆదా చేసుకోవటానికి మంచి అవకాశమని అన్నారు. పెర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ శ్రీ రాంబాబు ఈ సమావేశం లో పెర్మనెంట్ లోక్ అదాలత్ గురించి తెలియ చేసారు. హోటల్ %ఎ%. రాయల్ పార్క్ ఎవెన్యూ , అరండల్ పేట గుంటూరు లో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ బాల పంచాయత్ ఇంటర్ఫేస్ మీటింగ్ లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి %ఎ%. లీలావతి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి లీలావతి నేటి బాలలే రేపటి పౌరులని వాళ్ళకు చట్ట సభలగురించి తెలియ చేయటం ముదావహమని అన్నారు. అలాగే పిల్లలు న్యాయ సేవాధికార చట్టం, బాలల హక్కుల గురించి తెలుసుకోవాలని వారి చుట్టుపక్కలవారికి తెలియ చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా బాల పంచాయతీ సభ్యులకు న్యాయ సేవాధికార చట్టం , బాలల హక్కుల గురించి వివరించారు.

### జిల్లాలో కోడి పందాలు నిషిద్ధం

గౌరవ హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు నిషిద్ధం - ఏం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్, గుంటూరు

జిల్లా ఎస్పీ, ఆర్డిఓ, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులతో సోమవారం గుంటూరు జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు.

జిల్లాలో కోడి పందాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగింది.

కోడిపందాలు జరగకుండా పర్యవేక్షించేందుకు మండల, డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు చేస్తూ ఈనెల 10 వ తేదీన ఉత్తర్వుల జారీ

ప్రతి మండలానికి తాసిల్దార్, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కానిస్టేబుల్, జీవ రక్ష సంఘం, జంతు సంక్షేమ సంఘాల ప్రతినిధులతో టీముల ఏర్పాటు

కోడిపందాల విషయంలో గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు పకడ్బందీగా అమలుకు చర్యలు తీసుకోవాలి.
సరైన చర్యలు తీసుకొనని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

2bhk Apartments, attractive price in Mangalagiri area Call 9440662699

# మతతత్వ మురికిలో పొర్లుతున్న సినిమా యానిమల్స్

● మతతత్వ మురికిలో పొర్లుతున్న సినిమా యానిమల్స్

● కవి కరీముల్లా సామాజిక వ్యాసం

**ఒకానొకప్పుడు** తెలుగు సినిమా ప్రగతిశీల భావాలకు నెలవుగా ఉండేది. సామాజిక రుగ్మతలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే సాధనంగా కొనియాడబడేది. కానీ నేడు అదే సినిమా మానవ సంబంధాలకు విఘాతం కలిగిస్తూ, మానవీయ విలువలకు పాతర వేస్తూ, సాంస్కృతిక కాలుష్యాన్ని పెంచుతూ సమాజంలో అనైక్యతకు, ముస్లింలపై ద్వేషం పెంచే మతతత్వ ఫాసిస్టు పోకడలకు బాటలు వేస్తుంది. మొత్తం సినిమా రంగమంతా కాకపోయినా తులసీవనంలో గంజాయి మొక్కల్లాంటి కొందరు మతపిచ్చ నటులు, దర్శకులు, నిర్మాతలు, మాటల రచయితల వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొంది.

ముఖ్యంగా సమాజంలో అతిపెద్ద మైనార్టీ సమాజమైన ముస్లింల మనోభావాలకు వీసమెత్తు విలువ ఇవ్వకుండా దేశద్రోహులుగా, ఖూనీకోర్లుగా చిత్రీకరిస్తూ ఇతర వర్గాల్లో ముస్లిం వ్యతిరేకత పెంచే ఫాసిస్టు కుట్రలకు పాల్పడుతుంది. దేశభక్తి ముసుగులో ముస్లిం ద్వేష కేంద్రంగా ఇతివృత్తాలు నిర్మిస్తూ లౌకికవ్యవస్థకే సినీ రంగం గొడ్డలిపెట్టులా మారటం దురదృష్టకరం. ఓ వైపు బతుకు పోరాటంలో ఎన్నో సమస్యలతో కునారిల్లుతూ శ్రామిక జీవన సంస్కృతి కలిగి దేశ ఉత్పత్తి రంగంలో ప్రధాన శ్రమశక్తిగా ఉన్న ముస్లింలు నేడు తెలుగు సినిమా చూడాలంటేనే భయపడే పరిస్థితి దాపురించింది. అదేమంటే చూపించవల్సిన ఫ్యాక్షన్ అంతా చూపించి చివరిలో ఫ్యాక్షన్ తప్పు అని సందేశం ఇచ్చినట్టు ఒక మంచి ముస్లిం క్యారెక్టర్ కూడా పెట్టాం కదా! అని అంటారు. ఇటువంటి కుత్సితమైన మతతత్వ పూరితమైన ఆలోచనలు సినీ పరిశ్రమకు, సమాజానికి మరింత హాని చేసేవే కానీ మేలు చేసేవి కావు.

ఈ మధ్య వచ్చిన యానిమల్ సినిమాలో బురఖా వేసుకొని ముస్లిం స్త్రీలు సిగరెట్ తాగుతున్నట్టు చూపారు.విలన్ ముస్లిం క్యారెక్టర్ను పెట్టి చాలా జుగుప్స చూపించారు.గర్భంతో ఉన్న ముస్లిం స్త్రీని(విలన్ భార్య )శత్రువు భార్య కదా చంపేసేయండి అని హీరో అంటాడు.'పోలీస్ కమీషనర్' అనే సినిమాలో హీరో ఓ ముస్లిం క్యారెక్టర్ను 'రేయ్ తురకోడా' అని పిలుస్తాడు. 'ఖడ్గం' సినిమాలో హీరో టోపీ గడ్డం ఉన్న విలన్ను హిందూ దేవతా విగ్రహం ఉన్న గుడి కేసి తల మోది చంపుతాడు. పాకిస్తాన్ క్రికెట్లో గెలిస్తే ముస్లింలంతా స్వీట్స్ పంచుకుని ఆనందించినట్లు చూపిస్తాడు. వీటివల్ల సినిమా సంచలనాలు నమోదు చేసుకుని పది కాసులు సంపాదించి పెడితే పెట్టుందేమో కానీ సమాజానికి ఎంతహాని చేస్తుందో వేరే చెప్పనక్కరలేదు. అయినా ఈ దేశం కోసం రక్తతర్పణ చేసిన ముస్లింల త్యాగాలు ఒక చరిత్ర కాలేకపోయిన చోట ఇంతకన్నా మంచి సినిమాలు వస్తాయని ఆశించడం భంగపాటే అవుతుంది. పైసల కోసం మానవ విలువల్ని, వలువల్ని దిగజార్చేవాళ్ళకు దేశభక్తిని గురించి



మాట్లాడే అర్హతే లేదు. ఒక ముస్లిం తన సమస్యల్ని మర్చిపోయి అందరిలా కాసింత వినోదం కోసం థియేటర్కు వెళితే ప్రతి రీలు నీతిలేని ఖడ్గమై కుళ్ళబొడుస్తుంది. ఇలా ఓ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వేధించటంలో తెలుగు సినిమా శాడిజం పరాకాష్టకు చేరుకుంది. మరో దృష్టి కోణం నుండి పరిశీలిస్తే ముస్లిం స్త్రీల జీవితాల్ని అపహాస్యం పాలు చేసే సినిమాలు వస్తున్నాయి. ఒక ముస్లిం స్త్రీ (హీరోయిన్) బురఖా లాగుతూ హీరో వెకిలి చేష్టలు (దర్శకుడి దృష్టిలో ప్రేమ) చేస్తుంటాడు. ఇలాంటి సన్నివేశాలు చిత్రీకరించటం ద్వారా వీళ్ళు సమాజానికి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారో ఫాసిజం ఆలోచన విధానం అవగాహన చేసుకున్న వారెవరికైనా తెలుస్తుంది. ఇలాంటి సందేశాలే ఒక రకంగా ఆయేషామీరా హత్యకు కారణం అయ్యాయని ఎవరైనా అంటే తప్పు పట్టవల్సిన అవసరం లేదు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో ముస్లిం నటులు, గాయకులు, దర్శకులు, రచయితల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. తమకు ఇష్టమైన స్వంత పేర్లతో పిలవబడే అదృష్టం కూడా వీరికి లేదు. తాము ముస్లిం పేర్లతో కొనసాగితే తమను ఎక్కడ అణిచివేస్తారోనని భయపడ్తూ సినీ రంగంలో అనేక మంది తమ పేర్లు మార్చుకోవటం ముస్లిం కళాకారుల దైన్యస్థితికి అద్దం పడుతుంది. ఇలా తెలుగు సినిమాలో వేళ్ళూనుకుంటున్న ఫాసిజం పడగనీడలో ముస్లిం క్యారెక్టర్ ఆర్టిస్టులు సైతం నిత్యం అవమానాలకు గురి అవుతూ తమ కెరీర్ను కాపాడుకోవల్సి వస్తుంది. అదే తమిళ, మళయాళ, హిందీ సినీరంగాలలో అయితే ప్రతిభకు పట్టం కడతారే తప్ప కళాకారుల కులం, మతం చూడరు. ఆ స్థాయికి తెలుగు సినీరంగం ఎప్పుడు ఎదుగుతుందో వేచి చూడాల్సిందే. కులం కంపులో కుళ్ళిపోతూ, మతతత్వ రొచ్చులో పొర్లాడుతూ సినిమా సగటు ప్రేక్షకులకు జుగుప్స కలిగిస్తుంది. తెలుగు సినిమాలో విప్లవ సినిమాలు తీస్తున్నామని చెప్పుకుంటున్నవారి పరిస్థితి సైతం ఇందుకు భిన్నంగా లేదు. వీరికి ముస్లింల జీవితాలు, అభద్రతా భావం, అస్తిత్వ భయాలు ఎప్పుడూ ఇతివృత్తంగా కన్పించలేదు. సమాజంలోని పీడితుడు హిందువైనా, ముస్లిమైనా అతని పక్షం వహించేవాడే నిజమైన కళాకారుడు. అలాకాక సమాజాన్ని ముక్కలు ముక్కలు చేసి మత విద్వేషాలు పెంచాలని చూసేవారు కళాకారులుగా కాక కళాసైతానులుగా మిగిలిపోతారు.

ప్రపంచవ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం, దేశీయంగా మతతత్వ ఫాసిజం బుసలు కొడ్తున్న ఈ సందర్భంలో మతసామరస్యాన్ని, నిజమైన దేశప్రేమని పెంపొందించే సినిమాలు తీయటం, ప్రోత్సహించటం సినీ నిర్మాణ సంస్థల నైతిక బాధ్యత. అయితే మొత్తం తెలుగు సినీ ప్రపంచం ఇలా కుళ్ళి పోయిందని మనం గుండెలు బాదుకోవల్సిన అవసరం లేదు కానీ కొద్ది మంది వల్ల మొత్తం సినీరంగానికి అప్రతిష్ట రాకుండా జాగ్రత్త పడవల్సిన అవసరం అందరికీ ఉంది.

ప్రపంచ చరిత్రలో ఎంతో విశిష్టమైన భారతీయ సంస్కృతిలో భాగమైన లౌకికపునాదుల్ని కాపాడుకోవటం అందరి విధి. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే సాధనంగా, సామరస్య, సహజీవన విలువల్ని పెంపొందించే కళాఖండాల్ని నిర్మిస్తూ విభిన్న వర్గాల వారధిగా తెలుగు సినిమా భవిష్యత్తులో నిలవాలని ఆశిద్దాం..

"సినీ దర్శకుల్లారా!
నలిగి నలిగి నుజ్జయినోడ్ని
బిక్కు బిక్కుమని బ్రతికేటోడ్ని
చించబడ్డ బురఖాల్ని
మూల పడ్డ చరఖాల్ని
దొర్లిపడ్డ మా గడ్డం తలల్ని
బాయ్నెట్ నెత్తుటి వెలల్ని
ఎప్పుడైనా చిత్రించారా?
జీవితాంతం మాతో సాగే
ఆకలి గీతాల్ని
అక్షర క్షయమైన సత్యాల్ని
ఎప్పుడైనా విన్పించారా?
ఇక మీ సినిమా ఉన్మాదం
చూడలేము ఆపండేహె!

## సంక్రాంతి వేడుకల్లో కుటుంబ సభ్యులతో..

సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సొంత గ్రామమైన నారావారిపల్లెలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. గ్రామ దేవతలు గంగమ్మ, నాగాలమ్మలకు నారా, నందమూరి కుటుంబ సభ్యులు పూజలు చేశారు. తన తల్లి దండ్రుల సమాధి వద్ద చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రగిరిలో పార్టీ నేత పులివర్తినానిని పరామర్శించారు. చంద్రగిరిలో దొంగఓట్లపై పోరాటంలో భాగంగా చేపట్టిన నిరసనల్లో అస్వస్థతకు గురైన పులివర్తి నాని ఇంటికి వెళ్లి చంద్రబాబు పరామర్శించారు. ఓటర్ జాబితాలో అక్రమాలపై మీడియాతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లె వచ్చిన చంద్రబాబును ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీనేతలు, పలు గ్రామాల ప్రజలు కలిశారు.



**అస్వస్థతకు గురైన చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పులివర్తి నానిని పరామర్శించిన చంద్రబాబు**

## ఓటమి భయంతో వైసీపీ దొంగ ఓట్ల దందా



**చంద్రగిరిలో జరిగిన అవకతవకలు ఎన్నికల కమిషన్ కు కేస్ స్టడీ**

**దెకాయిట్లు కూడా చేయని విధంగా అక్రమాలు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**

**ఓటరు జాబితా అక్రమాలపై నిరసనల్లో**

చంద్రగిరి : ఓటమి భయంతో చరిత్రలో లేని విధంగా వైసీపీ దొంగ ఓట్ల దందాకు పాల్పడుతోందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గం ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలు ఎన్నికల కమిషన్ కు కేస్ స్టడీగా తీసుకోవాలన్నారు. డెకాయిట్లు కూడా చేయని విధంగా బరితెగించి ఓటరు జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల పులివర్తి నాని ఆర్డీవో కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకున్నారు. ఈ నిరసనల్లో నాని గాయాలపాలయ్యారు. చంద్రబుబ నాయుడు ఈ రోజు పులివర్తి నానిని చంద్రగిరిలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఎక్కడైనా ఓటరు లిస్టును ఎన్నికల అధికారులు చేస్తారు..కానీ దుర్మార్గంగా రాష్ట్రంలో వైసీపీ నేతలు దొంగ ఓట్లు చేర్పుతున్నారు. టీడీపీ సానుభూతి పరులు ఓట్లు తొలగిస్తున్నారు. ఓట్ల అంశంలో రాష్ట్రమంతా ఏం జరుగుతోందో చూస్తే...చంద్రగిరి ఒక కేస్ స్టడీ. ఎన్నికల కమిషన్ కు చంద్రగిరి నియోజకర్గం కేస్ స్టడీగా ఉంటుంది. ఇటీవల ఎన్నికల కమిషన్ తిరుపతి కలెక్టర్, ఎస్పీఏలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. లోక్ సభ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది.

విచ్చలవిడిగా ఫామ్-6, ఫామ్-7

దొంగఓట్ల చేర్పులు, టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపుపై పులివర్తి నాని ఆరు నెలలుగా పోరాడుతున్నారు. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తో ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ రాక్షసులు చేసే పనులతో ఫ్రస్టేషన్ కూడా వస్తుంది. ఎప్పుడూ నా జీవితంలో ఇలాంటి నేరస్తులను చూడలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 11 నియోజకవర్గాల్లో ఫామ్-6, ఫామ్-7, ఫామ్ -8 ను విచ్చలవిడిగా ఉపయోగించారు. పోయినసారి 2.90 లక్షల ఓట్లతో 325 బూత్ లు ఉన్నాయి. ఇప్పుడు 3.08 లక్షల ఓట్లతో 75 బూత్ లు పెంచారు. తుమ్మలగుంటలో గతంలో నాలుగు బూత్ లు ఉన్నాయి..అవి ఇప్పుడు ఏడు బూత్ లు చేశారు. వాళ్ల లెక్కల ప్రకారం మళ్లీ నాడు 2.70 లక్షల ఓట్లు ఉంటే..ఇప్పుడు 3.08లక్షల ఓట్లు ఉన్నాయంటున్నారు. 38 వేల ఓట్లు కొత్తగా వచ్చాయి. ఇందులో ఫామ్ -6 ద్వారా 25 వేల ఓట్లు చేర్పించారు. 6 వేల మంది 40, 80 ఏళ్ల వయసు ఉన్నవాళ్లు కొత్తగా ఎక్కడి నుండి వచ్చారో తెలీదు. 13,928 ఓట్లు ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద ఉన్నాయి. సంగీతం హరి, హరి సంగీతం అనే పేరుతో తిరుపతి, చంద్రగిరిలో చేర్చారు. శ్రావ్య దువ్వాల..దువ్వాల శ్రావ్య అనే పేర్లతో శ్రీకాళహస్తి, చంద్రగిరిలో చేర్చారు. మల్లగుంట్ల మహేష్ పేరుతో పీలేరు, చంద్రగిరిలో ఓట్లు చేర్చారు. ఇవన్నీ చూస్తే ఎన్నికల అధికారులు ఎంతగా అధికార పార్టీ నేతలతో కుమ్మక్కయ్యారో తెలుస్తోంది. ఓట్ల అవకతవకలు చూడాల్సిన బాధ్యత మాది కాదు..ఉద్యోగులది. తప్పులు జరిగితే జైలుకు పంపించే అవకాశం ఉంది..అయినా అధికారులు తేలిగ్గా తీసుకున్నారు.

వైసీపీ నేతలకు పాస్ వార్డ్

సచివాలయ సిబ్బందిని నియమించి అవకతవకలకు పాల్పడుతున్నారు. పులివర్తి నాని చేసే ధర్మపోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి. వైసీపీని ప్రజలు ఇంటికి పంపడం ఖాయం. అధికారులు కూడా చట్ట ప్రకారం చేయాలి. చట్టాన్ని ఉల్లంఘిస్తే బోను ఎక్కిస్తాం. న్యాయస్థానాన్ని ఆశ్రయించి చేసిన అక్రమాలపై చర్యలు తీసుకునేలా చేస్తాం. 10 ఎన్నికలు చూశాను..ఎప్పుడూ ఇలాంటి అవకతవకలు చూడలేదు. వైసీపీ నేతలకు పాస్ వార్డు ఇవ్వడంతో ఎమ్మార్వో కార్యాలయంలో కూర్చుని నమోదు చేస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థ ఎన్నికల విధుల్లో ఉండదని ఎన్నికల కమిషన్ చెప్పింది. వాలంటీర్లు కూడా ప్రజలకు మేలు చేయడం వరకే ఉంటే గౌరవిస్తాం..ఒక పార్టీకే పని చేస్తే శిక్ష పడేలా చేస్తాం. అధికార యంత్రాగాన్ని నేరస్తులుగా తయారు చేస్తున్నారు. కుప్పంలో దొంగ ఓట్లు ఉంటాయంటున్నారు..తప్పించుకోవడానికి దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు." అని చంద్రబాబు నాయుడు అన్నారు.

BUY / SELL
CAPITAL
AMARAVATI LPS
PLOTS 9440662699













